www.dainamicnews.com
శుభోదయ
డైనమిక్
ప్రజల కోసం - ప్రగతి కోసం
dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
డైనమిక్ దినపత్రికలో
అన్ని మండలాల వారీగా
విలేకరులు కావలెను.
డైనమిక్
CELL : 96523 03089

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 176 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | వెల : 4/-

వికసిత్ భారత్‌కు సమష్టి కృషి

- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకారం
- సీఎం రేవంత్‌రెడ్డి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- ఆర్ఆర్ఆర్‌తో హైదరాబాద్‌కు కొత్త ఊపు
- పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం
- ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ సత్తా

హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్రం నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల వాటాను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నాహక కార్యక్రమంలో ఆయన పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రంతో కలిసి ముందుకు సాగుతామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి - మిగతా3లో

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

- నవంబర్1న ర్యాలీకి తరలిరండి
- ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
- ఇండీ కూటమి నవంబర్ 1న తలపెట్టిన వలో ఢిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి
- తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు
- దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దాం

డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

- బ్యాంకులే నష్టపరిహారం చెల్లించాలి
- అసాధారణ లావాదేవీలపై నిఘా
- తగ్గిన డిజిటల్ అరెస్ట్ కేసులు
- విద్యావంతులూ మోసపోతున్నారు
- డిజిటల్ అరెస్టులపై సీజేఐ ఆగ్రహం

టి వృథాపై ఫిర్యాదు చేయండి

- 'పానీ' యాప్‌ను ప్రారంభించిన జలమండలి
- నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్త కార్యక్రమం
- ఫొటోలు, వీడియోలతో ఫిర్యాదు చేసే అవకాశం
- నీటిని వృథా చేస్తే జరిమానాలు
- 'సేవ్ వాటర్ వాలంటీర్'గా నమోదు చేసుకోవచ్చు

హైదరాబాద్

నగరంలో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు హైదరాబాద్ జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రజలను నీటి సంరక్షణలో భాగస్వాములను చేస్తూ 'పానీ' పేరుతో ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి గురువారం జలమండలి కార్యాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు తాగునీటి ప్రాధాన్యంపై - మిగతా3లో

మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

- సెబీకి ఆదేశాలు ఇవ్వలేమన్న సుప్రీం
- కొత్త నియంత్రణ విధానం సృష్టించలేం
- పెట్టుబడిదారుల వివరాలపై వాదనలు
- పారదర్శకతపై పిటిషనర్ ఆందోళన

ఎరుపెక్కిన ఆకాశం..

- ఛత్తీస్‌గఢ్‌లో పలుచోట్ల రక్తవర్ణంలోకి మారిన ఆకాశం
- అర్నబ్ తుపాను ప్రభావంతోనే ఈ పరిస్థితి అని నిపుణుల అంచనా
- 'స్ట్రేంజర్ థింగ్స్' సిరీస్‌తో పోలుస్తూ నెటిజన్ల వైరల్ పోస్టులు
- ఇనుము అధికంగా ఉండే ధూళి కణాలే దీనికి కారణమని వెల్లడి
- ఏపీ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వైనం

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

- ఎల్‌నినోపై కొత్త అంచనా!
- మార్చిలోనే ఎక్కువ మరణాలు సంభవించే అవకాశం ఉందని వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మరణాల అంచనా
- నైజీరియాలో 56 వేల మరణాల ప్రమాదం ఉందన్న క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్
- ఎల్‌నినో ప్రభావం 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం

రైతుల ఆత్మహత్యలు పట్టవా?

- రాష్ట్రం కరువులో ఉంటే.. మూసీ సుందరీకరణ ఎందుకు?
- ప్రజల గొంతు నొక్కితే అదేనా పబ్లిక్ హియరింగ్?
- మూసీ ప్రాజెక్టు డీపీఆర్ ఏది?
- 10 టీఎంసీల నీటిని మూసీకి తరలించడంపై ఆగ్రహం
- మూసీ పేరుతో లక్షన్నర కోట్ల దోపిడీకి కుట్ర
- తాగునీటికి కటకట.. సుందరీకరణకు ప్రాధాన్యమా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

550 ఎకరాలు ప్రభుత్వానివే

- మియాపూర్ భూములపై సుప్రీం తీర్పు
- 23 ఏళ్ల వివాదానికి తెర
- ప్రైవేటు వ్యక్తుల అప్పీళ్లు కొట్టివేత
- ప్రభుత్వానికి అనుకూలంగా ధర్మాసనం తీర్పు

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూ వివాదంలో సుప్రీంకోర్టు కీలకతీర్పు వెలువరించింది. సుమారు 550 ఎకరాలకిపైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములపై హక్కులు కోరుతూ ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది. దీంతో వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములపై - మిగతా3లో

రబీ సాగుపై ఎల్‌నినో పంజా

- దేశవ్యాప్తంగా 59 శాతం పడిపోయిన గోధుమల సాగు
- ఆందోళనలో రైతులు!
- ఎల్‌నినో ఎఫెక్ట్ రబీ పంటల సాగుపైనా పడింది
- దేశంలో ఈ రబీ పంటల సాగు విస్తీర్ణం 28.26 లక్షల హెక్టార్ల నుంచి 18.02 లక్షల హెక్టార్లకు తగ్గింది

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

- అర్నబ్ తుపాను ప్రభావం నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం
- రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు
- కొత్త హెచ్చరికతో రైతులు, తీరప్రాంత ప్రజల్లో ఆందోళన

ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై బి. హనుమాన్ నాయక్

శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణంలోని అగ్రికల్చర్ కాలేజీలో గురువారం యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎస్సై బి. హనుమాన్ నాయక్ పాల్గొని విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలు, సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై బి. హనుమాన్ నాయక్ మాట్లాడుతూ.. కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకూడదని, వారిని వేధించడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడితే ర్యాగింగ్ నిరోధక చట్టాలతో పాటు వర్తించే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడటం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినడమే కాకుండా, వారి కుటుంబాలు కూడా ఇబ్బందులకు గురవుతాయని తెలిపారు. కళాశాలల్లో ప్రశాంతమైన, స్నేహపూర్వక వాతావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లింగయ్య, ప్రొఫెసర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మిగడ్డ కాలనీ సమస్యలపై కాంగ్రెస్ ధర్నా..
అధికారుల నిర్లక్ష్యంపై కొత్త అంజిరెడ్డి ఆగ్రహం

న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీలో పౌర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 29 శుభోదయ డైనమిక్ : జమ్మిగడ్డ న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పౌర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ నివాసులు బుధవారం కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి ఈ నిరసనకు నాయకత్వం వహించారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ నిరసనకారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలనీ సంక్షేమ సంఘం నిర్మించిన నీటి ట్యాంకును అధికారులు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని నిరసనకారులు ఆరోపించారు. ఆ ట్యాంకు వల్ల ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగడం లేదని వారు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే నీటి ట్యాంకును తొలగించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, రహదారిని అడ్డుకుంటూ నిర్మించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంటిని తొలగించాలని పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు తెలిపారు. ఈ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడానికి రాజకీయ ప్రభావం కారణమై ఉండవచ్చని నిరసనకారులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్త అంజిరెడ్డి మాట్లాడుతూ, కాలనీ వాసులు అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవడం విచారకరమని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీలో పెండింగ్‌లో ఉన్న అన్ని పౌర సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాలనీ వాసులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

ప్రధాన డిమాండ్లు

కాలనీ సంక్షేమ సంఘం నిర్మించిన నీటి ట్యాంకును తొలగించే ప్రయత్నాలను నిలిపివేయాలి.రహదారికి అడ్డంకిగా ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి. జమ్మిగడ్డ న్యూ శ్రీనివాస్ నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న అన్ని పౌర సమస్యలను పరిష్కరించాలి. కాలనీ నివాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ నివాసులు పాల్గొని నినాదాలు చేశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

ఈటల పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసమే: తోటకూర వజ్రేష్ యాదవ్

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కేంద్రం మద్దతు తీసుకురావాలి

మేడ్చల్- మల్కాజ్ గిరి, అక్టోబర్ 29 శుభోదయ డైనమిక్ : జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు విషయంలో బీజేపీ తన వైఖరిని స్పష్టం చేయాలని మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు, మెడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ కాలుష్య సమస్య పరిష్కారం కోసం కాకుండా, రాజకీయ లబ్ధి కోసమే మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు.

గురువారం దమ్మాయిగూడలోని తిరుమల గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, జవహర్‌నగర్ ప్రజలు ఏళ్లుగా తీవ్ర కాలుష్య సమస్యతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన సమయంలో ఈటల రాజేందర్ డంపింగ్ యార్డ్ తరలింపునకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటివరకు ఆయన చేసిన కృషిని వివరించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉందని వజ్రేష్ యాదవ్ స్పష్టం చేశారు. ఎంపీగా ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, అవసరమైన అనుమతులు, నిధులు, మద్దతు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, సమస్య పరిష్కారానికి కేంద్ర సహకారం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీపై ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి మద్దతు కూడగట్టడానికి ప్రయత్నించకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు. డంపింగ్ యార్డ్ కారణంగా జవహర్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య, పర్యావరణ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, డంపింగ్ యార్డ్ తరలింపుపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని బీజేపీకి సూచించారు. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని పక్షాలు సమన్వయంతో పనిచేయాలని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మెడ్చల్ నియోజకవర్గానికి చెందిన డీసీసీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ప్రభుత్వ విప్ వేముల వీరేశం

శుభోదయ డైనమిక్ న్యూస్, నల్గొండ బ్యూరో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రత్యేక అభివృద్ధి నిధులపై అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం నల్గొండ కలెక్టరేట్‌లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగం, పనుల పురోగతిపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నిధులు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా వినియోగించాలని, ప్రతి నెలా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, సంక్షేమ శాఖ డీడీ శశికళ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు వేగవంతం చేయాలి

డూప్లికేట్ ఓట్లను గుర్తించి తిరస్కరించాలి: అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్

శుభోదయ డైనమిక్ న్యూస్, నల్గొండ బ్యూరో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.ఫారం-18 దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, డూప్లికేట్ ఓట్లను గుర్తించి తిరస్కరించాలని సూచించారు. పట్టభద్రుల విద్యార్హత ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకే ఓటు హక్కు కల్పించాలని స్పష్టం చేశారు.నల్లగొండ జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియ ముందంజలో ఉండటంపై కలెక్టర్ బి. చంద్రశేఖర్‌ను అభినందించారు. డీటీసీ కంప్యూటర్ కేంద్రంలో 20 కంప్యూటర్లతో రెండు షిఫ్టుల్లో దరఖాస్తుల పరిశీలన చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

అన్నదాత ఆశలపై అకాల వర్షం పిడుగు!

నేలకొరిగిన వరి పంటలు.. పెట్టుబడులు ఎలా తీర్చాలోనని రైతుల ఆవేదన



శుభోదయ డైనమిక్ న్యూస్ -- నేరేడుచర్ల: నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో బుధవారం కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం కష్టపడి సాగుచేసిన వరి పంటలు చేతికొచ్చే సమయంలో వర్షం బీభత్సానికి నేలకొరిగాయి.గ్రామానికి చెందిన రైతు అల్వాల శ్రీధర్ సుమారు 30 ఎకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నారు. ఇప్పటికే ఎరువులు, పెట్టుబడులు, కూలీల ఖర్చులు పెరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో అకాల వర్షం మరింత నష్టాన్ని మిగిల్చింది.అప్పులు చేసి పంట సాగు చేసిన తమకు ప్రకృతి వైపరీత్యాలు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు నేలకొరగడంతో దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

అకాల వర్షంతో నష్టపోయిన వరి పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని, బాధిత రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రూ.43.50 లక్షలతో మార్కెట్‌లో అభివృద్ధి పనులు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిధుల మంజూరు

శుభోదయ డైనమిక్ న్యూస్ -- నేరేడుచర్ల:నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రూ.43.50 లక్షలు మంజూరైనట్లు మార్కెట్ కార్యదర్శి టి. సన్నీ తెలిపారు.మార్కెట్ యార్డులో టవర్ లైట్ ఏర్పాటుకు రూ.5 లక్షలు, విద్యుత్ మరమ్మతులకు రూ.5 లక్షలు కేటాయించగా, ఈ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. రైతు విశ్రాంతి భవనం మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు, బోర్‌వెల్ ఏర్పాటుకు రూ.3.50 లక్షలు, మూడు గోదాముల పైకప్పు మరమ్మతులు, పెయింటింగ్ పనులకు రూ.25 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. వీటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా ధాన్యం నిల్వ కోసం రూ.3 కోట్లతో 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన నూతన గోదాముల నిర్మాణానికి మంత్రి సహకారంతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ యార్డులో 2,800 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉన్నాయని పేర్కొన్నారు. కొత్త గోదాముల నిర్మాణం పూర్తయితే రైతులకు ధాన్యం నిల్వ చేసుకునేందుకు మరింత సౌకర్యం కలుగుతుందని కార్యదర్శి వివరించారు.

శుభోదయ డైనమిక్
శుక్రవారం 30 అక్టోబర్ 2026

బూరుగడ్డ శంభు లింగేశ్వర స్వామివారికి ఎరగాని నాగన్న గౌడ్ ప్రత్యేక పూజలు



శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్ రూరల్: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభు లింగేశ్వర స్వామివారి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు రవికుమారాచార్యులు స్వామివారి ప్రత్యేక ప్రసాదాలను నాగన్న గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిమట సైదులు యాదవ్, సుఖేష్ చార్యులు, రాములు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గళం యాత్రను విజయవంతం చేయండి

చేవెళ్ల గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయాలి: నగేష్ రాథోడ్

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్: గిరిజన హక్కుల సాధన కోసం భద్రాచలం నుంచి అక్టోబర్ 28న ప్రారంభమైన 'గిరిజన గళం--తండా నిద్ర' యాత్ర శుక్రవారం హుజూర్ నగర్‌కు చేరుకోనుందని గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది నగేష్ రాథోడ్ తెలిపారు. యాత్రను విజయవంతం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. చేవెళ్ల గిరిజన డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, గిరిజనులకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ కన్వీనర్ వెంకట్రామ్ నాయక్, బీటెక్ సైదా నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను దీవించిన ఐఎంఏ బృందం

కోదాడశుభోదయ డైనమిక్ వార్త , అక్టోబర్ 29 కోదాడ పట్టణంలోని వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్ లో ఏనుగుల అప్పారావు – కళ్యాణి ఏకైక పుత్రిక వివాహ వేడుకల్లో కోదాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాసరెడ్డి, డాక్టర్ చంద్రమోహన్, ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు పాల్గొని నూతన దంపతులైన వీరబాబు, శ్రీ లీల శ్రావ్య లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామారావు, మోహన్ రావు, అప్పారావు, వెంకటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ

శుభోదయ డైనమిక్ న్యూస్ ,చిలుకూరు, అక్టోబర్ 29: చిలుకూరు మండల కేంద్రంలో జరుగు కంపాటి గురవయ్య గురు స్వామి (వార్త రిపోర్టర్) 18 వ పడి సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి భక్త బృందం, ఆంజనేయ స్వామి పీఠం కొత్త చిలుకూరు ఆధ్వర్యంలో నిర్వహించే నవంబర్ 14 శనివారం ఐదు గంటలకు గ్రామంలో నగర సంకీర్తన నవంబర్ 15వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు 18 కలశములతో మహా మండల పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కొండల్ గురు స్వామి సారథ్యంలో గురువారం కరపత్రం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కొత్త చిలుకూరు పీఠం అయ్యప్ప స్వాములు, నరసింహ స్వాములు పాల్గొన్నారు.

పిల్లల స్నేహపూర్వక జిల్లాగా సూర్యాపేట

యూనిసెఫ్‌తో జిల్లా యంత్రాంగం ఒప్పందం

శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట బ్యూరో జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దేందుకు యూనిసెఫ్‌తో జిల్లా యంత్రాంగం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పిల్లల హక్కులు, మానసిక వికాసం, సమస్యల పరిష్కారం, వారి అభిరుచులను ప్రోత్సహించడంపై అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 29, సూర్యాపేట : వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపార రంగంలో ముందుకు సాగాలని నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై ఫ్రూట్స్ హౌస్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో నూతనంగా వ్యాపార సంస్థను ప్రారంభించడం అభినందనీయమన్నారు. వ్యాపారులు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారుల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, డ్రై ఫ్రూట్స్ హౌస్ సిబ్బంది రమేష్, తిరుపతమ్మ, శివ, కవిత, రాజేష్, శివారెడ్డి, స్వాతి, తరుణి, నిర్వాహకులు పాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ తేజస్విని మేడంను సన్మానించిన ఈకేపేట సర్పంచ్ దొడ్డి నరసింహారావు

నడిగూడెం, అక్టోబర్ 29 (శుభోదయ డైనమిక్ వార్త): నడిగూడెం మండల ఎస్ఐ తేజస్విని మేడంను ఈకేపేట సర్పంచ్ దొడ్డి నరసింహారావు మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తేజస్విని మేడంకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

చందుపట్లలో ఘనంగా ఆత్మీయ కూడిక

శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట నకిరేకల్ నియోజకవర్గంలోని చందుపట్ల గ్రామంలో బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఆత్మీయ క్షేమాభివృద్ధి కూడిక, వీధి వీధి సువార్త కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫౌండర్, చైర్మన్ రెవ. జీవ ప్రకాశం బల్లెం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ గొంగళ్ల సునీల్ బృందం బైబిల్ సందేశాన్ని అందించింది. ప్రజల ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి, దేశ శాంతి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, నాయకులు, అధికారుల క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి పాస్టర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దాబిల్‌పురా భూసర్వేలో కచ్చితత్వం, పారదర్శకత పాటించాలి: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్- మల్కాజ్ గిరి అక్టోబర్ 29 శుభోదయ డైనమిక్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ సర్వే కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మండలం దాబిల్‌పురా గ్రామంలో గురువారం అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి సర్వే పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ భూముల వివరాలను డిజిటల్ విధానంలో మ్యాపింగ్ చేయడం, పట్టాదారు పాస్‌బుక్‌లకు అనుసంధానమైన డిజిటల్ గుర్తింపు వివరాల ఆధారంగా ఆన్‌లైన్‌లో భూములను గుర్తించే ప్రక్రియను అదనపు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న సర్వే పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. సర్వే ప్రదేశంలో స్థానిక రైతులతో నేరుగా మాట్లాడిన విజయేందర్ రెడ్డి వారి అభిప్రాయాలు, సూచనలను తెలుసుకున్నారు. భూ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా కచ్చితత్వం, పారదర్శకత పాటించాలని సర్వే సిబ్బందికి కీలక సూచనలు చేశారు.

నూతన పట్టు వస్త్రాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్

శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఓరుగంటి నరేష్ పిల్లల నూతన పట్టు వస్త్రాల కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్ హాజరయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకకు హాజరైన ఆయన, అక్కడికి వచ్చిన ప్రముఖులు, బంధుమిత్రులను కలిసి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి, ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను పాలకూరి అశోక్ కోరారు. కుటుంబ వేడుకలో పాల్గొంటూనే పట్టభద్రులను కలిసి తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూనూరు నరసింహ, ప్రణీత్ నాయుడు, బీసీ జాతీయ నాయకులు చనగాని బాలకృష్ణ, చనగాని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలించాల్సిందే!

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈటల రాజేందర్ పాదయాత్ర

కుందన్‌పల్లి నుంచి రాంపల్లి ఎక్స్ రోడ్ వరకు మూడో రోజు కొనసాగింపు

శుభోదయ డైనమిక్ వార్త ,కిసర జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేస్తూ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర మూడో రోజు కుందన్‌పల్లి నుంచి రాంపల్లి ఎక్స్ రోడ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రాంపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఈటల రాజేందర్ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రజల పక్షాన ప్రభుత్వానికి సమస్యను తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన నాగరాజు యాదవ్, మామిడి జంగారెడ్డి, ఎల్లసాని నాగరాజు యాదవ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు, తడిసిన సూర్యశేఖర్ రెడ్డి, పన్నాల వినయ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్నగర్ ముగ్గురు మున్సిపల్ అధికారులపై చర్యలు

శుభోదయం డైనమిక్ న్యూస్ హుజూర్నగర్ : హుజూర్నగర్ లోని మున్సిపల్ భావి స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై కలెక్టర్ తీవ్ర చర్యలకు ఆదేశించారు.. రికార్డులు తప్పు గా సృష్టించడంలో ప్రమేయం ఉన్న ముగ్గురు అధికారులపై క్రమశిక్షణ చర్యలు క్రిమినల్ ఫిర్యాదుకు ఆదేశించారు. అవుట్ సోర్సింగ్ ఆపరేటర్ను తొలగించారు. జిల్లాలో ఇతర మున్సిపల్ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపి 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

అంబేద్కర్ అభయహస్తం పథకం ఏమైంది?

ప్రభుత్వంపై మాదిగల ఆగ్రహం తప్పదు

తెలంగాణలో ఎంఆర్పీఎస్ బలోపేతానికి కృషి: జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ

కోదాడ శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 29 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం ఏమైందని, మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వం మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంఆర్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ హెచ్చరించారు.
బుధవారం కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎంఆర్పీఎస్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మాదిగల హక్కుల కోసం, ఎస్సీ వర్గీకరణ అమలు, అంబేద్కర్ అభయహస్తం పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాదిగలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
కోదాడలో విలేకరులతో మాట్లాడుతున్న ఎంఆర్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ తదితరులు.

35వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 29, సూర్యాపేట : పట్టణంలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డులో కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ మెరుగైన జీవన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓట్ల నమోదును వేగవంతం చేయాలి

బీఆర్ఎస్ కోఆర్డినేటర్లకు తిప్పన విజయసింహారెడ్డి పిలుపు

నడిగూడెం, అక్టోబర్ 29 (శుభోదయ డైనమిక్ వార్త): నడిగూడెం మండలంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదును మరింత వేగవంతం చేసి, అధిక సంఖ్యలో పట్టభద్రుల ఓట్లను నమోదు చేయాలని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇన్‌చార్జి తిప్పన విజయసింహారెడ్డి పార్టీ కోఆర్డినేటర్లకు పిలుపునిచ్చారు. మండలంలో ఇప్పటివరకు 1,299 ఎమ్మెల్సీ ఓట్లు నమోదు కాగా, బీఆర్ఎస్ యాప్ ద్వారా పార్టీ కోఆర్డినేటర్లు 917 ఓట్లను నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన పట్టభద్రులను కూడా గుర్తించి ఓటర్లుగా నమోదు చేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు అందించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. యువత, నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అజయ్ కుమార్, ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, వేపీకే పేట సర్పంచ్ నరసింహారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, జలీల్, మేకల వీరబాబు, రఫీ, దున్న ప్రవీణ్, పుట్ట ప్రవీణ్, కాసాని సతీష్, జలగం శివకృష్ణ, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్నబ్ తుఫాను ప్రభావం.. నేలకొరిగిన వరి పంట.. లబోదిబోమంటున్న అన్నదాతలు!

శుభోదయ డైనమిక్ న్యూస్ -- చిలుకూరు, అక్టోబర్ 29: ఆర్నబ్ తుఫాను ప్రభావంతో చిలుకూరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలు, వీచిన ఈదురుగాలుల కారణంగా పొలాల్లో ఏపుగా పెరిగిన వరి పైరు నేలకొరిగింది. నెలల తరబడి కష్టపడి, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో నేలపాలవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, సాగునీటి కోసం భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులకు ప్రకృతి వైపరీత్యం రూపంలో మరో దెబ్బ తగిలింది. వరి పైరు నేలకొరిగిపోవడంతో ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉండటంతో పాటు కోత పనులకు ఆటంకం కలగడం, దిగుబడి తగ్గే అవకాశం ఉండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులు పంట నష్టంతో పెట్టుబడులు ఎలా తిరిగి పొందాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, చిలుకూరు మండలంతో పాటు పరిసర గ్రామాల్లో దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించి పంట నష్టం వివరాలను నమోదు చేయాలని రైతులు కోరుతున్నారు. నష్ట తీవ్రతపై సమగ్ర నివేదిక రూపొందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని, వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో స్పందించి రైతులకు భరోసా కల్పించాలని

స్థానికులు కోరుతున్నారు. కష్టపడి పంట పండించిన అన్నదాతకు చివరికి కన్నీళ్లే మిగలకుండా, అధికారులు తక్షణమే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి, అర్హులైన రైతులకు న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

రాయినిగూడెంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన సర్పంచ్ గుండు రామాంజిగౌడ్

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయినిగూడెం గ్రామ సర్పంచ్, సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజిగౌడ్ పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.

ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసి, ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా నిరుపేద కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని, సొంతింటి కల నెరవేరుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కార్యక్రమంలో పేర్కొన్నారు.

సొంత ఇల్లు ప్రతి పేదవాడి చిరకాల స్వప్నమని, ఆ కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సునీత, మాజీ ఎంపీటీసీ బాల్దూరి సందీప్, గ్రామ శాఖ అధ్యక్షుడు శంభయ్య, రాష్ట్ర డీలర్ల కార్యదర్శి గుండు గురవయ్య, యువజన నాయకులు గండు నరేష్, గుండు నరసింహతో పాటు గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు. ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారుల్లో గుండు స్వప్న, గుండు ఉష, దార ధనమ్మ, మేకపోతుల విజయలక్ష్మి, గుడిగుంట్ల ధనమ్మ, పోలగాని రమణ, పగిళ్ల మహేంద్ర, సురగాని నాగమ్మ, అమరారపు సువాసిని, గంట పుష్పలత, కడప అంజమ్మ, మాచర్ల భద్రమ్మ, కడప సువార్త, వాడపల్లి నాగమ్మ, ఆలేటి మల్సరు తదితరులు ఉన్నారు.

భరోసా, షీ టీం సేవలు భేష్!

మహిళలు, బాలల రక్షణకు పటిష్ట చర్యలు

శుభోదయ డైనమిక్ వార్త । సూర్యాపేట, అక్టోబర్ 29: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీసు భరోసా కేంద్రం, షీ టీం కార్యాలయాలను యునిసెఫ్ బాలల రక్షణ బృందం గురువారం సందర్శించింది. యునిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ సోనికుట్టి జార్జ్, టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఫిలిప్స్ కేంద్రాలను పరిశీలించి, బాధితులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డితో కలిసి కేంద్రాలను సందర్శించిన బృందం.. లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలికలకు అందిస్తున్న తక్షణ సహాయం, న్యాయపరమైన, వైద్యపరమైన సేవలు, కౌన్సెలింగ్, రక్షణ, పునరావాస చర్యల గురించి తెలుసుకుంది. భరోసా కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులు, కౌన్సెలింగ్ విధానాలను పరిశీలించింది.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆధ్వర్యంలో భరోసా, షీ టీం బృందాలు మహిళలు, బాలల రక్షణకు పటిష్టంగా పనిచేస్తున్నాయని తెలిపారు. బాధితులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే చోట న్యాయ, వైద్య, రక్షణ సేవలు అందించడమే భరోసా కేంద్రం ప్రధాన ఉద్దేశమన్నారు. బాధితులకు అవసరమైన కౌన్సెలింగ్, న్యాయపరమైన మార్గదర్శకత్వం అందించడంతోపాటు, వారి పరిస్థితిని బట్టి పునరావాస చర్యలు చేపడుతున్నామని వివరించారు. అర్హులైన బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. భరోసా కేంద్రం

పనితీరు, బాధితులకు అందిస్తున్న సేవలను యునిసెఫ్ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో భరోసా టీం ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమ, యునిసెఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్!

ముగ్గురు అధికారులపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు

శుభోదయ డైనమిక్ న్యూస్ -- సూర్యాపేట బ్యూరో

హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి చెందిన సుమారు 192 చదరపు గజాల స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తుల పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ చర్యలకు ఆదేశించారు. మున్సిపల్ ఆస్తి పన్ను రికార్డులను అక్రమంగా సృష్టించి రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో, అప్పట్లో పనిచేసిన ముగ్గురు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత అవుట్‌సోర్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను తొలగించారు. వివాదాస్పద స్థలాన్ని పరిరక్షించాలని, అక్రమ లావాదేవీలపై క్రిమినల్ ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలోని ఇతర మున్సిపల్ ఆస్తులపైనా విచారణ చేపట్టి 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అక్రమాలు రుజువైతే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

గోపాలపురానికి గ్రామ కంఠం కేటాయించాలి!

కలెక్టర్‌కు బెల్లంకొండ గురవయ్య గౌడ్ విజ్ఞప్తి

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్: మండలంలోని గోపాలపురం గ్రామానికి అధికారికంగా గ్రామ కంఠం కేటాయించి, భూ రికార్డుల సమస్యను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహించి, మూడు సర్వే నంబర్లకు సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు సమర్పించినట్లు తెలిపారు. సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గ్రామానికి సంబంధించి రికార్డుల సమస్య దశాబ్దాలుగా కొనసాగుతోందని పేర్కొన్నారు. అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలించి, గ్రామ కంఠం కేటాయింపుతో పాటు సర్వే రికార్డులను సవరించి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చ

మోతె మండల కేంద్రంలో పలు కుటుంబాలను పరామర్శించిన - కీసర సంతోష్ రెడ్డి.



శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే అక్టోబర్ 29 మోతె మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు లిసామ పెద్ద వెంకట్ రెడ్డి అదే గ్రామానికి చెందిన సర్జరీతో చికిత్స పొందుతున్న డీలర్ కుంట నారాయణ రెడ్డి గారి సతీమణి లికుంట జయమ్మ మరియు మోతె గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన లిస్వర్గీయ దోసపాటి రాములు చిత్ర పటానికి పూలతో ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిమోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క వీర రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మనాగోటి శ్రీకాంత్, బొక్క యల్లారెడ్డి(మాజీ ఉప సర్పంచ్), బొడ్డు నర్సయ్య, హనుమా రెడ్డి,దోసపాటి ఉపేందర్ మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యతోపాటు సామాజిక స్పృహ అవసరం

ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మద్దిమడుగు సైదులు

శుభోదయ డైనమిక్ న్యూస్ -- నేరేడుచర్ల: విద్యార్థులు విద్యతోపాటు సామాజిక స్పృహను అలవర్చుకుని, దేశ సేవలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మద్దిమడుగు సైదులు అన్నారు.

గురువారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేరా యువ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత ఇస్తూనే సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు, వివిధ సంస్థలు నిర్వహించే సామాజిక అంశాల పోటీల్లో విద్యార్థులంతా పాల్గొనాలని కోరారు. ఈ పోటీల్లో వై. అశ్విత ప్రథమ, సంజన ద్వితీయ, ప్రత్యూష తృతీయ బహుమతులు సాధించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వచ్చే నెల 4న సూర్యాపేటలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న 'వన్ నేషన్ – – వన్ ఎలక్షన్' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ భానోతు నాగేందర్, అధ్యాపకులు ప్రణతి, ఎల్.ఎన్. రావు, సీహెచ్. వెంకన్న, శ్రీనివాసులు, సునీత, ప్రసాద్, అంజయ్య, నరసింహాచారి, గణేష్, వీరు, వెన్నెల, జానకిరామ్ రెడ్డి తదితరులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పిల్లుట్ల రఘు ఆర్థిక సాయం

కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

శుభోదయ డైనమిక్ న్యూస్ -- నేరేడుచర్ల: నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సంక బుడ్డి సైదులు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు భరోసా ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం కల్లూరు గ్రామానికి వెళ్లిన బీఆర్ఎస్ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్యా శ్రీనునాయక్.. సైదులు భార్య శివమ్మకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పంగ శ్రీను, బీఆర్ఎస్ నాయకులు జిలకర రామస్వామి, జింకల భాస్కర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సైదులు, శివాజీ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION :
4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET,